



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 4 మే 2025 - పేజీలు 8




తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ఈ నెలాఖరులు నిర్వహించే మహానాడు పండుగలో పార్టీ నిర్మాణంలో భారీ మార్పులు జరుగుతాయని తెదేపా నేతలు చర్చించుకుంటున్నారు. ఈ మేరకు పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారీ గాని కసరత్తు చేస్తున్నారు. పార్టీలో జరగబోయే కీలకమైన మార్పును తనతోనే ప్రారంభించాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. 1982లో తెలుగుజాతి ఆత్మ గౌరవం నినాదంతో తెలుగు గడ్డపై ఆవిర్భవించిన పార్టీకి ఇక కొత్త జవసత్వాలు నింపాలని అగ్రనేతలు భావిస్తున్నారు. అందులో భాగంగా యువతకు స్థానం కల్పించాలని ఇప్పటికే మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ రాజకీయాల్లో కీలకమైన పొలిట్ బ్యూరోను కూడా ప్రక్షాళన చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఇదేప ఆధ్వర్యంలో ఎన్నో మహానాడు జరిగాయి.. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని పార్టీ అభ్యున్నతికి పీటవేశారు. ఎంత సీనియర్ అయినా ఒకే పదవిని వరుసగా మూడుసార్లు నిర్వహిస్తే ఆ పదవి నుంచి తప్పుకొని వేరే కొత్తవారికి అవకాశం కల్పించాలని మాట లోకేష్ నోట ఈ మధ్యకాలంలో తరచూ వినిపిస్తోంది. దీనికి మహానాడులో పక్కాగా శ్రీకారం చుట్టాలని పార్టీ అధినేతల కూడా కొంతమంది భావిస్తున్నారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## మహానాడు వేదికగా...

# టీడీపీలో భారీ మార్పులు ?

తెలుగుదేశం పార్టీకి మహానాడు అన్నది అతి పెద్ద పండుగ. పార్టీ ప్రతీ ఏటా ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తూ వస్తూంది. తెలుగుదేశం పార్టీకి మహానాడు అన్నది అతి పెద్ద పండుగ. పార్టీ ప్రతీ ఏటా ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తూ వస్తూంది. ఇది ఒక సంప్రదాయంగా మారడమే కాదు పార్టీ జనాలతో పాటు సాదర జనాలకు కూడా టీడీపీ మహానాడు ఎంతో ఆసక్తిని కలిగిస్తూ ఉంటుంది. ప్రతీ ఏటా టీడీపీ వ్యవస్థాపకుడు ఎంటీఆర్ జన్మదినం వేళ మహానాడు జరుగుతుంది. మే 27 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తే అందులో మే 28 అన్న గారి పుట్టిన రోజుగా ఉంటుంది. దేశంలో కానీ

- ఒకే పదవి మూడుసార్లు నిర్వహిస్తే తప్పుకోవాలి
- తెదేపాలోకి యువత రావాలి
- తనతోనే ప్రారంభిస్తాను అంటున్న లోకేష్
- ఈ వ్యవహారం మహానాడులో తేలేనా
- సీనియర్ తెదేపా నేతల ఆలోచన ఏంటి?

వివిధ రాష్ట్రాలలో కానీ ఏ పార్టీ మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున పార్టీ పండుగను నిర్వహించిన దాఖలాలు లేవు. ఆ రికార్డు కేవలం టీడీపీకే సొంతం అని చెప్పాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఎన్నో మహానాడులు జరిగాయి, టీడీపీ ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంది. అయితే ఈసారి మహానాడులో పెను సంచలనాలే నమోదు అవుతాయని అంటున్నారు ఈసారి మహానాడు వేదికగా టీడీపీలో సంస్థాగతంగా భారీ మార్పులు ఉంటాయని అంటున్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి మంత్రి అయిన నారా లోకేష్ పదే పదే ఇటీవల కాలంలో ఒక మాట చెబుతూ వస్తున్నారు. ఎంతటి సీనియర్ అయినా మూడు సార్లు వరసగా ఒకే పదవులు నిర్వహిస్తే కనుక వాటి నుంచి తప్పుకోవాలని సూచించారు. విరామం ఇచ్చి జూనియర్లకు ఆ పదవులలో చాన్స్ ఇవ్వాలని కూడా ఆయన ప్రతిపాదించారు. అది తనతోనే మొదలుపెట్టాలని అనుకుంటున్నట్లుగా కూడా చెప్పారు. ఇక చూస్తే టీడీపీలో ప్రస్తుతం నారా లోకేష్ మిగతా 3వ పేజీలో

## 7న ప్రతిష్టాత్మకమైన శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణానికి శంకుస్థాపన

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్

ఈ నెల 7వ తేదీన గుంటూరు నగరానికి ప్రతిష్టాత్మకమైన శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనుల శంకుస్థాపన జరుగుతుందని, విస్తరణ పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి శంకర్ విలాస్ ఆర్ఓబి రోడ్ విస్తరణ పనులను ఏసి కాలేజి నుండి అరండల్ పేట పోలీస్ స్టేషన్ వరకు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఆర్ఓబి నిర్మాణ డిజైన్ ని పరిశీలించి, ఇప్పటి వరకు జరిగిన విస్తరణ పనులు, మార్కింగ్ అంశాలను పట్టణ ప్రణాళిక, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ఈ నెల 7న కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎంఎల్సీలు, ఎంఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనుల శంఖుస్థాపన చేస్తారన్నారు. ఆర్ఓబి ప్రభావిత భవనాల్లో అంగీకారం తెలిపిన వారి భవనాలను తొలగించడం, ఆక్రమణలను లేకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అంగీకారం తెలిపిన వారి భవనాలకు నష్ట పరిహారం అందించడానికి ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. శంఖుస్థాపన జరిగే ప్రదేశాన్ని నిర్ణయం జరిగిన అనంతరం శిలాఫలకం ఏర్పాట్లను ఆర్&బి అధికారుల సమన్వయంతో చేయాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఆర్&బి డిఈఈ చిన్నయ్య, ఏఈఈ సంజీవ కుమార్, ఏసిపిలు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# దాతల ధాతృత్వం అభినందనీయం









గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ – వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ1.60 కోట్ల విలువైన వెంటిలేటర్లను అందించడం అభినందనీయమని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర రావు అన్నారు. దీంతోపాటు, జిఎంసి లో చదువుకున్న 80వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 29 లక్షల చెక్ వితరణను అలాగే రూ. 22 లక్షలవిలువైన స్టెప్ డౌన్ ఐసీయూని. శనివారం ఆయన ప్రారంభించారు. ఈ.కార్యక్రమానికి ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ అహ్మద్ గుంటూరు, మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ , దాతలు భాష్యం రామకృష్ణ తో కలిసి కేంద్ర సహాయ

- కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి
- జిజిహెచ్ వైద్యశాలకు వితరణ ఇచ్చిన భాష్యం రామకృష్ణ
- రెడ్ క్రాస్ సేవలను కొనియాడిన కేంద్ర మంత్రి

మంత్రి పెమ్మసాని పాల్గొని గుంటూరు జిజిహెచ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిగతా 3వ పేజీలో

## ఉన్నత విద్య తోనే బంగారు భవిష్యత్

**వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి తాను అభ్యసించే విద్యపై అశ్రద్ధ వహించకూడదని ఉన్నత విద్య ద్వారానే విద్యార్థుల జీవితాలు బంగారు బాటలో నడుస్తాయని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్. అన్నారు. స్థానిక అరండల్ పేట 11/3 లోని వేద సీడ్స్‌లో గుడివాడలో నివసిస్తుంటున్న భూపేష్ అనే విద్యార్థికి ఇంటర్ సెకండియర్ పూర్తిచేసుకుని, తదుపరి సిఎ ఫౌండేషన్ కోచింగ్ కొరకు తమ వంతు ఒకరూ 30 వేల ఆర్థిక సాయం తులసి ధర్మచరణ్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా. ధర్మచరణ్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. దేశ సేవలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు ఉన్నారని వారందరినీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగ్గట్టు పేద విద్యార్థులను ఆదరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి చేరుకొని పేద విద్యార్థులకు సాయం అందించాలన్నారు.

## రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి ఏది.?

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్స్ లో చేసిన పోస్ట్ కు సమాధానంగా రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ప్రత్యేక."పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల మీకు ఎప్పుడూ చిత్తశుద్ధి ఏది అని ప్రశ్నించారు. మీ పాలనలో రైతులకు చెల్లించాల్సిన ?1,674 కోట్ల బకాయిలను మా ప్రభుత్వం ప్రాధాన్యతగా చెల్లించిందని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో లి:5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 24 గంటల్లోనే ?8,277.59 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 24 గంటల్లో ?2,722.81 కోట్లు జమ చేశాం. రైతుల కష్టానికి తక్షణ ఆర్థిక మద్దతు అందించాం. తమ కూటమి రైతుల మద్దతు ఉన్నతికి పూర్తిగా కట్టుబడి ఉందని చెప్పారు..

## ప్రాంతీయ గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ క్యాంప్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం గుంటూరు లో శనివారం సమ్మర్ ఓరియంటేషన్ క్యాంప్ జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 15 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. తదుపరి పిల్లలకు కుమారి వాగ్దేవి కృష్ణ ఇండియా మ్యాప్ లో రాష్ట్రాలను ఎలా గుర్తించాలి. ఏ ఏ రాష్ట్రాలు ఎక్కడెక్కడ ఉన్నవి పిల్లలకి అర్థమయ్యే విధంగా నేర్పించినారు అదేవిధంగా పరమేశ్వర రావు గారు పిల్లలకు ఇంగ్లీష్ క్లాస్ తీసుకొని ఉన్నారు అందులో ముఖ్యంగా ఇంగ్లీష్ గ్రామర్ బేసిక్స్ అర్థమయ్యే విధంగా చెప్పినారు తదుపరి పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించే జాతీయ నాయకుల కథలను చెప్పించారు ఈ కార్యక్రమం నందు గెజిటెడ్ లైబ్రరీ ఎన్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ లైబ్రరీన్ షేక్ ఖయ్యూం కుమారి శ్రీలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# దేశభాషలందు తెలుగు ఎంతో గొప్పది

- కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి
- తెలుగు మహాసభల పోస్టర్లు ఆవిష్కరించిన మంత్రి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రపంచ తెలుగు 3వ మహాసభలు కార్యక్రమ పోస్టర్ని గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఆంధ్ర సరస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ సభా అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పెమ్మసాని తన చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026, జనవరి 3, 4, 5 తేదీలలో జరగబోయే "ప్రపంచ తెలుగు 3వ మహాసభలు – 2026" పోస్టర్ ను పెమ్మసాని తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని మాట్లాడుతూ అక్షరాభ్యాసం చేయించిన తల్లిని అక్షరం దిద్దించిన గురువుని అక్షరాలు నేర్పిన బడిని అక్షరాల సమహారమైన తెలుగుని, తెలుగు భాషను ప్రేమిస్తూ.. అభిమానిస్తూ.. గౌరవిస్తూ ముందుకు తీసుకు వెళు తున్న ప్రతి ఒక్కరికి. అభివందనలు తెలిపారు. పంచమ వేదమైన మహాభారతాన్ని తెలుగులో రాసిన ఆదికవి నన్నయ్య. తెలుగు భాషలతో తెలుగుదేశం చెప్పిన శ్రీకృష్ణదేవరాయలు. తన రచనా పాఠవాలతో అబ్బురపరచిన తెనాలి రామలింగడు తెలుగు భాషను అమితంగా ప్రేమించే నందమూరి తారక రామారావు ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు భాష అనేక ప్రాశస్త్యం ఉందని చెప్పారు. ఔన్నత్యాన్ని, ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహాను భావుల, ప్రముఖుల ప్రయత్నాన్ని మనందరం కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్న నేను కూడా చిన్నతనం నుంచి తెలుగు మీడియంలో చదువుకున్నవాడినే.. అందుకే ఈనాటికి తెలుగులో అంత స్పష్టంగా, మమేకమవుతూ మాట్లాడగలడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగును లోతుగా నేర్చుకొని, అందులోని శబ్దాలను, గాఢతను పూర్తిగా తెలుసుకోగలగాలి. ఇలాంటి తెలుగు భాషను మరింత ముందుకు తీసుకువెళ్తూ ఈ ప్రపంచ మహాసభ ద్వారా తెలుగును ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తున్న సభ్యులకు నా ప్రత్యేక ధన్యవాదాలు నా వంతు సహకారంగా ఈ తెలుగు మహాసభలకు వైస్ ప్రెసిడెంట్ గారిని తీసుకొచ్చే బాధ్యతను నేను తీసుకుంటాను. గుంటూరు పరిసరాల్లో త్వరలో ఏర్పాటు చేయబోయే ఈ మహాసభలకు అన్ని సౌకర్యాలు అందజేయడానికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ , ప్రపంచ తెలుగు 3వ మహాసభలు కార్యక్రమ ముఖ్య సమన్వయకర్త పి. రామచంద్ర రాజు, వివిఐటి సంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# చుండూరు ఉమాను అభినందించిన ప్రధాని నరేంద్ర మోడీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంనాకు. చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు నుప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. 2014 నుండి భారతీయ జనతా పార్టీ లో. క్రియాశీలక సభ్యత్వం తీసుకొని గుంటూరు జిల్లా ధార్మిక మండల సభ్యులుగా గుంటూరు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ గా దుగ్గిరాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా దుగ్గిరాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా భారతీయ జనతా పార్టీని మండలంలో అభివృద్ధి కి కంకణం కట్టుకున్నారు . జిల్లాలో భారతీయ జనతా పార్టీని ప్రతిష్ట పరిచే విషయంలో క్రమశిక్షణ. కలిగిన నాయకుడిగా కార్యకర్తగా ఎదుగుతూ కార్యకర్తలని కలుపుకొని పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జయప్రదం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న చుండూరు ఉమామహేశ్వరరావు ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందించినట్లు చుండూరు ఉమామహేశ్వరరావు తెలిపారు.

# అభ్యర్థులు ప్రణాళిక పద్ధతిలో ప్రిపేర్ కావాలి

**డిఎస్సీ అభ్యర్థులు అభ్యంతరాలను ప్రభుత్వం పరిష్కరించాలి : కె.యస్.లక్ష్మణరావు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** డి.ఎస్.సి పరీక్షకు ఒక ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధించవచ్చని శాసన మండలి మాజీ సభ్యులు కె.యస్.లక్ష్మణరావు అన్నారు. శనివారం 2/7 బ్రాడిపేటలోని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వై. కృష్ణ కాంత్ అధ్యక్షతన డి.ఎస్సీ పై అవగాహన సదస్సు జరిగింది. వచ్చిన అభ్యర్థులు ఇచ్చే ఉచిత మెటీరియల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.యస్. లక్ష్మణరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల ఆందోళన ఫలితంగా నేడు డి.ఎస్.సి నోటిఫికేషన్ వచ్చిందన్నారు. ఈ నోటిఫికేషన్‌పై అభ్యర్థులు 4 ప్రధాన అభ్యంతరాలను తెలుపుతున్నారన్నారు. కొంత మంది అభ్యర్థులు వయోపరిమితిని 47 సం?రాలకు పెంచాలని, మరికొంత మంది డిగ్రీలో క్వాలిఫైడ్ మార్క్స్ 50 శాతం నుండి 40 శాతం కి తగ్గించాలని, సిలబస్ రిత్యా 45 రోజులు కాలపరిమితిని 90 రోజులుకి పెంచాలని, ఒకే జిల్లాకి ఇకే పేపర్ కావాలని కోరుతున్నారని వారి అభ్యతంరాలను పరిష్కరించాలని ఇప్పటికే డి.వై.ఎఫ్.ఐ అభ్యర్థులతో కలిచి ఆందోళన చేస్తున్నారు. అదేవిధంగా అభ్యర్థులు పరీక్షకు ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. డి.ఎస్.సి సిలబస్ ఏమి చదవాలి, ఎలా చదవాలి అనేది వివరించారు. డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇప్పటికి వరకు అభ్యర్థులను రోడ్లుమీదకు రాకుండా ఉండే విధంగా నోటిఫికేషన్స్ ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ కావాలని, వచ్చినతర్వాత పలు రకాల సమస్యలు పరిష్కరించాలని నిరంతరం ఆందోళన చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వాలు కల్పిస్తున్నా యన్నారు. ఎటువంటి అభ్యంత రాలకు, న్యాయమైన వివాధానాలకు తావులేకుండి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి నేడు అభ్యర్థులను రోడ్లుఎక్కేవిధంగా చేశారన్నారు. ఇప్పటికైనా అభ్యర్థులు కోరుతున్నా 4 ప్రధాన అభ్యంతరాలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తానే పరీక్షకు ప్రణాళిక అబద్ధంగా రిపేర్ కావాలని జరగబోయే డీఎస్సీలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అభ్యర్థుల ఆవేదనని అర్థం చేసుకొని సమస్యలు పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. ఈ సదస్సులో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై కృష్ణ కాంత్ సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు కె .అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న శారీ వాక్, త్రీ కె రన్ కార్యక్రమాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మాతృ దినోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేదీన శారీ వాక్, త్రీ కె రన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వీ వైబ్ సంస్థ అధినేత రాగ వీణ తెలిపారు. ఆదివారం నగరంలోని వీవర్స్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అమ్మ వారి అచంచలమైన ప్రేమ, మద్దతు మరియు త్యాగాలకు ప్రతి ఒక్కరు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. తల్లులను గౌరవించడానికి ఆమె ప్రేమను తిరిగి ఆమెకు పంచడానికి ఈ ప్రపంచంలో ఏదీ సరిరాదని. అయితే అమ్మను గౌరవించే సాధారణ మార్గాలలో ఆమెతో ప్రేమతో మాటలు పంచుకోవడం, ప్రత్యేక బహుమతులు అందించడం మరియు వారితో కలిసి సమయాన్ని గడపడం ఉన్నాయని తెలిపారు. అయితే సమాజ పరంగా మనందరం సంయుక్తంగా శారీ వాక్, 3కె రన్ ద్వారా అమ్మను గౌరవించాలని, ఈ వేడుక లో పాల్గొని మన జీవితాలను రూపొందించడంలో తల్లులు పోషించే కీలక పాత్రను మరియు మన శ్రేయస్సుపై అమ్మ ప్రభావాన్ని గుర్తు చేసుకుంటూ "మాతృ దినోత్సవం" సందర్భంగా మే 11 ఉదయం 6 గంటలకు మన మంగళగిరి లోనీ ఎన్ఆర్ఐ హాస్పిటల్ కూడలి వద్ద గౌతమ బుద్ధ రోడ్డులో నిర్వహించే కార్యక్రమంలో "శారీ వాక్" "త్రీ కె రన్" లో పాల్గొని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేద్దామనీ రాగ వీణ తెలిపారు. ఇందులో మొదటగా "శారీ వాక్" నిర్వహించి అందరికీ మెడల్స్ అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం "త్రీ కె రన్" ఉంటుందనీ ఆమె తెలియచేశారు. భారతీయ సంస్కృతిని కాపాడే మంగళగిరి నేతన్న కోసం మంగళగిరిలో నిర్వహించే 3కె రన్, శారీ వాక్ కార్యక్రమం తో పాటు మంగళగిరి నేతన్న చేతుల మీదుగా తయారైన వస్త్రాలతో "మహిళల ఫ్యాషన్ షో" మరియు నృత్య నిపుణురాలు ప్రీతి వారి సంగీత విభావరి (డీజే) ఉంటుందని ఆమె తెలిపారు.

# ఈనెల 5 నుండి 10 వరకు ఫోరెన్సిక్ వర్క్ షాప్

## డిజిపి హరీష్ కుమార్ గుప్తా వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ వర్క్ షాపును ఈ నెల 5 నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల విచారణాధికారులకు, డాక్టర్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఫోరెన్సిక్ ఆధారాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫోరెన్సిక్ వర్క్ షాప్ యొక్క ముఖ్యోద్దేశం "ఫోరెన్సిక్ ఆధారాల నిర్వహణ, సేకరణ, చైన్ ఆఫ్ కస్టడీ మార్గదర్శకాలు, నేర పరిశోధనలో అనుసరించవలసిన విధివిధానాలు మరియు ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలు అనే అంశాలపై అధికారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ భౌతిక ఆధారాలను శాస్త్రీయంగా విశ్లేషించి, నిజానిజాలను వెలికతీయడంలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. విచారణలో ఖచ్చితత్వం, న్యాయబద్దంగా జరగడంతో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడటం వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉండి, నేరాల శాతం తగ్గుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానసపుత్రిక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ" (APFSL) నిర్మాణం ముగింపు దశకు చేరుకుందన్నారు. 2026 మార్చి నాటికల్లా ఇది అందుబాటులోకి రానున్నదని తెలిపారు. తుళ్లూరులో 250 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నారు. ఏపీ ఫోరెన్సిక్ విభాగం డైరెక్టర్ జి. పాలరాజు, ఐ.పీ.ఎస్., ఆధ్వర్యంలో జరిగే ఈ వర్క్ షాపులో ఫోరెన్సిక్ సైన్స్ కు సంబంధించిన పలు అంశాలపై విచారణాధికారులకు, డాక్టర్లకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 96 శాతం సక్సెస్ రేటుతో "ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ" కేసుల పరిష్కారంలో, నిందితులకు శిక్ష పడటంలో, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంలో తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా APFSL డైరెక్టర్ జి. పాలరాజు, (ఐజీపీ) ఐ.పీ.ఎస్. శాస్త్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. అభినందించారు.

# ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి రవి, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి, జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ జిల్లాను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందజేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ బి గీతాంజలి, జిల్లా ఎమునైజేషన్ అధికారి, సురేఖ, డి పి హెచ్ ఎన్ ఓ, సురేష్, డీసీఎం ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల పంటను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పండించిన పంటకు మార్కెట్లో ధర తక్కువ ఉన్నా.. ఎక్కువకు కొనుగోలు చేస్తున్నామన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మినుములకు మార్కెట్ ధర రూ.6,300 ఉండగా.. రూ. 7,400 చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు. కందుల ధర రూ.6,500కు పడిపోయినా.. రూ.7,550 చొప్పున 55 వేల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. సీసీఐ ద్వారా రూ.1400 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకున్నామని చెప్పారు. పొగాకు బోర్డుతో సంప్రదించి.. 20 కి.మీ మేర రవాణా ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.3 వేల కోట్ల ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన వైకాపా... గతంలో కేవలం రూ.1,525 కోట్లే ఖర్చు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జగన్ ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

## యడ్ల పందేల విజేతలకు బహుమతులు అందించిన ఎంపీ కృష్ణదేవరాయలు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం, వడ్లమూడి క్వారీ దేవాలయ ప్రాంగణంలో పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బలప్రదర్శన పందేలు కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు శనివారం పాల్గొన్నారు. . 8రోజులు జరిగే ఈ కార్యక్రమంలో.. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు..

## దాతల ధాతృత్వం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

పెమ్మసాని మాట్లాడుతూ వెంటిలేటర్లు, స్టెప్ డౌన్ ఐసీయూ సహకారం, ఏసీలు అందించిన దాతలకు అభినందనలు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని రామచంద్ర ప్రభు బాధ్యత తీసుకోవడం, లిఫ్టులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావడం, ఐక్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం, ఇలాంటివన్నీ చేయించగలు గుతున్నామంటే అది దాతలకు మాపై ఉన్న నమ్మకమే కారణమన్నారు. రూ. 2 కోట్ల విలువైన 4 నియో నేటల్ వెంటిలేటర్లు, 6 మొబైల్ వెంటిలేటర్లు, బెడ్స్, ఏసీలు, ఏర్పాట్లు అందజేసిన దాతలకు గుంటూరు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ అనేది వందల సంవత్సరాల నుంచి సేవా అందిస్తున్న సంస్థ. ప్రపంచవ్యాప్తంగా నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న సంస్థ. అని రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. సాధారణంగా ఎక్కడైనా స్థాపించిన వ్యక్తులు పక్కకు వెళ్ళగానే ఆ సంస్థలు నిరుపేర్యం అవుతాయి. కానీ రెడ్ క్రాస్ సంస్థ అనేది నిస్వార్ధంగా, సమాజ సేవకు కట్టుబడి ముందుకు వెళ్తుంది. లిండ్ మెడికల్ అనే ఫార్మా కంపెనీకి సంబంధించిన సంస్థ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ఐదేళ్లలో ఇలాంటి సేవ, దాన కార్యక్రమాలు అరుదుగా జరిగాయి. చేయాలని మనసు ఉన్న, అసమర్ధ నాయకత్వం వల్ల దాతలు కూడా ముందుకు రాలేని పరిస్థితి గడిచిన ఐదేళ్లలో చూసాం. లిగడిచిన 10 నెలల్లో దాతలు, అభ్యుదయవాదులు ఎందరో గుంటూరు జనరల్ ఆసుపత్రికి సహకారం అందించడానికి ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీ స్టేట్ కమిటీ సభ్యులు, దాతలు, భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, లిండ్ ఆక్సిజన్ మెడికల్స్ కంపెనీ ప్రతినిధులు, జిఎంసి పూర్వ (1980) విద్యార్థులు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, జడ్పీ చైర్పర్సన్ క్రిస్టినా, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు , డిప్యూటీ మేయర్ షేక్ సజీల తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు వేదికగా టీడీపీలో భారీ మార్పులు ?

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ మహానాడు తరువాత ఆయన జాతీయ కార్యనిర్వహణ అధ్యక్ష పదవిలోకి వెళ్తారు అని అంటున్నారు. అలాగే పార్టీకి ప్రాణం అయిన పొలిట్ బ్యూరోలో కూడా పెను మార్పులు చేస్తారని అక్కడ యువ రక్తానికి కొత్త ముఖాలకు చాన్స్ ఇస్తారని అంటున్నారు. ఈ మేరకు మహానాడులో తీర్మానం చేసి ఆమోదిస్తారని అంటున్నారు. ఆ తీర్మానం అనుసరించి జాతీయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ పదవుల నియామకాలలో కొత్త నీరుకు యువతకు అత్యధిక అవకాశాలు ఇస్తారని అంటున్నారు ఆ విధంగా యువతకు పెద్ద పీట వేస్తూనే సీనియర్లకు నెమ్మదిగా రాజకీయ విరామాన్ని ప్రకటిస్తారు అని అంటున్నారు. ఇక మహానాడు తరువాత పార్టీలో లోకేష్ ప్రాధాన్యత కానీ ఆయనకు దక్కిన పదవుల విషయంలో కానీ ఎంతో మార్పు ఉంటుందని ఒక విధంగా లోకేష్ కి అత్యంత కీలకమైన స్థానం దక్కబోతోంది అని ప్రచారం అయితే సాగుతోంది. అలాగే మహానాడులో చేసిన తీర్మానాల మేరకు పార్టీలో కొత్త నియామకాలను జూన్ లో ప్రకటించే చాన్స్ ఉందని అంటున్నారు. మొత్తానికి ఈసారి మహానాడులో అనేక మార్పులు ఉంటాయని పార్టీలో సమూలమైన ప్రక్షాళనకు నాంది పలుకుతారని అంటున్నారు చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# కనీస వేతనం 35వేలు ఇవ్వాలని డిమాండ్

▸▸ మే 5న పల్నాడు జిల్లా కలెక్టరేట్ ధర్నాకు పిలుపు

▸▸ ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కాసా రాంబాబు వెల్లడి




**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి కార్మికునికి కనీస వేతనం 35వేలకు పెంచాలని ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం నరసరావుపేటలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం అమలు చేయాలని మే 5వ తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా తలపెట్టినట్లు పేర్కొన్నారు. గతేడాది నవంబర్ 7, 8 తేదీల్లో బెంగళూరులో కనీస వేతనాల సమస్యపై ఏఐటీయూసీ నిర్వహించినట్లు గుర్తు చేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో అవసరాలు, కార్మికులకు గౌరవప్రదమైన జీవితం వంటి విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ఆనాడే కనీస వేతనం 35వేలు ఉండాల్సిందేనని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఈఏడాది ఫిబ్రవరి 12వ తేదీ గోవాలో జరిగిన ఏఐటీయూసీ వర్కింగ్ కమిటీలోనూ కనీస వేతనాల సమస్యపై తీవ్రంగా చర్చ జరిగింది. సుదీర్ఘ చర్చల అనం తరం ప్రతి కార్మికునికి 35వేల గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు చెప్పారు. ఈనెల 5వ తేదీన కనీస వేతనాలపై జాతీయ కోర్కెల దినం నిర్వహించాలని ఏఐటీయూసీ గోవా వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది. అదేవిధంగా మే 5వ తేదీ కారల్ మార్క్స్ జయంతి కూడా కావడంతో, ఏఐటీయూసీ పిలుపునకు ప్రాముఖ్యత ఏర్పడిందన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతులపై పని చేస్తున్న కార్మికులందరూ ఒకేతాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు. వారి కోసం సమీకరించాలన్నారు. త్వరలో ప్రకటించనున్న 8వ పీఆర్సీ ద్వారా ఎంతో కొంత మెరుగు దల సాధించడానికి వెసులుబాటు ఉంటుందన్నారు.తమ డిమాండ్లలో 35వేల వేతనంతో పాటు, రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును తక్షణమే నియమించాలని, సంవత్సరాల తరబడి బకాయిపడిన వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలన్నారు. కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతం చేసి, ప్రతి నెలా క్రమం తప్పకుండా, నిర్ణీత తేదీనే, వేతనాల బట్వాడాకు భరోసా కల్పించాలన్నారు. వేతనాలకు సంబంధించి, ఈనెల 5వ తేదీన కనీస వేతనాల కిందకు వచ్చే కార్మికులను వేలాది మందిని సమీకరిద్దామని, ఎంతో కొంత మెరుగుదలను సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, అనిల్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

# పబ్బరాజు వెంకటేశ్వరరావు చిరస్మరణీయులు
## - జనచైతన్య వేదిక



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

కీర్తిశేషులు పబ్బరాజు వెంకటేశ్వరరావు 1996లో శ్రీ షిరిడి సాయి దీనజన సేవా సమితి గుంటూరులో స్థాపించి వందలాది పేద, అంధ విద్యార్థులకు భోజన, వసతి తోపాటు విద్యను అందించిన మహనీయులు అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీన కీ.శే. పబ్బరాజు వెంకటేశ్వ రరావు 4వ వర్ధంతి గుంటూరులోని శ్రీ షిరిడి సాయి దీనజన సేవాసమితి అంధుల, వికలాంగుల, అనాధల శిక్షణాలయంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెలగపూడి పాండురంగారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మానవ సేవే మాధవ సేవ అని గుర్తించి కీఎశేఎ పబ్బరాజు వెంకటేశ్వరరావు 1996లో శ్రీ షిరిడి సాయి దీన జన సేవా సమితిని స్థాపించి గత 29 సంవత్సరాలుగా అంధులైన వందలాది విద్యార్థులకు ఉచితంగా భోజన వసతితో పాటు విద్యను అందించి చిరస్మరణీయులైనారు అని తెలిపారు. బ్రెయిలీ లిపితోపాటు ఆడియో క్యాసెట్స్ ద్వారా 10వ తరగతితో పాటు ఉచితంగా విద్యను కంప్యూటర్ శిక్షణ పోటీ పరీక్షలకు తర్ఫీదు ఇవ్వడం లాంటి కార్యక్రమాలకు అంధ విద్యార్థులకు సేవలు అందించిన మహనీయులు కీఎశేఎ పబ్బరాజు వెంకటేశ్వరరావు అని కొనియాడారు. పోటీ పరీక్షల శిక్షణ ద్వారా 43 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని గుర్తు చేశారు. అంధునిగా ఉంటూ తన ప్రతిభతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ ఆఫీసర్ గా పనిచేస్తున్న తను బుద్ధి కోటిరెడ్డి ప్రసంగిస్తూ పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధతతో కృషి చేస్తే అంధత్వం అభివృద్ధికి అడ్డుకాదన్నారు. అంధులైనప్పటికీ అనితర కృషితో హెడ్ మాస్టర్ గా అభివృద్ధి చెందిన నల్లపు రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ బ్రెయిలీ లిపి తో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని విద్యతోపాటు అన్ని రంగాలలో అంధులు సైతం అత్యున్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి దీనజన సేవాసమితి కార్యదర్శి పి.ఎస్. మూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణుభట్ల జయ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నేత ఎన్. తిరుపతయ్య తదితరులు ప్రసంగించారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సత్య సెక్యూరిటీ, ఇన్వెస్టిగేషన్ సంస్థ
## - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

ప్రతిభావంతులైన విద్యార్థులను సత్య సెక్యూరిటీ, ఇన్వెస్టిగేషన్ సంస్థ ప్రోత్సహించడం అభినందనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సత్య సెక్యూరిటీస్ లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లల్లో ఇంటర్, పదో తరగతుల్లో ప్రతిభ చూపించిన 20 మంది విద్యార్థులకు శనివారం గుంటూరు బృందావన్ గార్డెన్స్ సంస్థ కార్యాలయంలో పొగాకు బోర్డు మాజీ ఈడి అద్దంకి శ్రీధర్ బాబుతో కలిసి ఉపకార వేతనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే సేవ, స్నేహ భావాలను పెంచుకోవాలన్నారు. తల్లితండ్రులను గౌరవించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకొంటూ విద్యనభ్యశించాలన్నారు. సత్య సెక్యూరిటీ, ఇన్వెస్టిగేషన్ సంస్థ వారి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ప్రోత్సహించడం అభినందనీ యమని, ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం వలన విద్యార్థులలో ఆత్మావిశ్వాసం పెంపొందుతుందన్నారు. అలాగే విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్తానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమావేశంలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యంలోనే తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. దానికి అనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుని ఉన్నత స్థాయి చేరుకోవాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను పెంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి కాళహస్తి సత్యనారాయణ, ఎరిస్ కంపెనీ జిల్లా అధినేత రత్తయ్య, విశ్రాంత లెక్చరర్ జివి రాయుడు, సత్య సెక్యూరిటీస్ మేనేజర్ సత్య సాయి, ఎగ్జిక్యూటివ్ లిడియా, విశ్రాంత డిఎస్పీలు సుబ్బారెడ్డి, భగీరథ బాబు, కెవి నారాయణ, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, రామినేని సుబ్బారావు, సంస్థ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగర మేయర్ రవీంద్ర మంచి పరిపాలన అందిస్తారు
## - మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి



**గుంటూరు మేజర్ న్యూస్:**

తాడికొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి నగర మేయర్ కోవెలమూడి రవీంద్రని నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మేయర్ గుంటూరు నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని నమ్ముతున్నట్లుగా ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. నగరాభివృద్ధిలో మేయర్ రవీంద్ర తనదైన శైలిలో అభివృద్ధి ముద్ర వేస్తారని ఆమె ఆకాంక్షించారు.

# ఘనంగా విగ్రహముల అభిషేక మహొత్సవం



దుగ్గిరాల,మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం లో శనివారం విగ్రహముల అభిషేక మహొత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నిత్య పూజావిధులు, వాస్తు పూజ,హొమ బలి పర్యగ్నికరణ విధులు, ప్రభూత బలి, లక్ష్మీ గణపతి హొమం, నవగ్రహ హొమం, జలాదివాసము ,క్షీరాదివాసము, అది వాస హొమములు నిర్వహించారు. విగ్రహములకు భక్తులు స్వయంగా తమ ఇండ్ల నుండి బిందెలతో నీటిని తీసుకుని వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం ధాన్యాదివాసము ,పరివార దేవత సహిత ప్రధాన వేది కా అర్చన, రుద్ర సూక్త, దుర్గాసూక్త, పురుష సూక్త, శ్రీ సూక్తా, మన్యుసూక్త, సుబ్రహ్మణ్య హొమములు, కళా హొమములు, పుష్పాదివాసము, నిర్వహించారు. రాత్రి భక్తులు విరివిగా పాల్గొని పుష్పములను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కె .సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తిని రంగ ప్రసాద్ అర్చకులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారి సేవలోరాష్ట్ర దేవదాయశాఖ అదనపు కమీషనరు



పెదకాకాని,మేజర్ న్యూస్ : శ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ అదనపు కమీషనరు తెనాలి చంద్రకుమార్ దంఽతులు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్చారణల నడుమ మేళతాళములతో అదనపు కమీషనరు దంపతులకు సాదర స్వాగతము పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామివార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో అదనపు కమీషనరు దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితులచే వేద ఆశ్వీరవచనము చేయగా అదనపు కమీషనరు దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటము, ప్రసాదములను ఆలయ ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ అందజేసినారు.

## కోర్టు ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన న్యాయమూర్తులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలోని తాలూకా కోర్టు ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని న్యాయమూర్తులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ తౌశిక్ హుస్సేన్, ఒకటవ రెండవ, అదనప జూనియర్ సివిల్ జడ్జిలు ప్రియదర్శిని సుజాన్ కుమార్లు ప్రారంభించారు. శనివారం సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్స్ కంటి క్లినిక్ వారి ఉచిత కంటి వైద్య శిబిరంలో న్యాయవాదులు తమ యొక్క కళ్ళను పరీక్షలు చేయించుకున్నారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ చేస్తున్న సేవలను పలువురు న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గంతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, గుమస్తాలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జన్మదినోత్సవ వేడుకలు

## పారిశుధ్య కార్మికులకు, పేద బ్రాహ్మణ మహిళలకు చీరలు పంపిణి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ, లిటరేచర్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్, బిజెపి రాష్ట్ర మీడియా సెల్ కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్ వారి కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నరేంద్రమోడీ "స్వచ్ఛత హి సేవా హై" లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు, పేద బ్రాహ్మణ మహిళలకు చీరలు పంపిణి అనంతరం పేదలకు భోజన వితరణ చేయటం జరిగింది. ఈసందర్భంగా పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ వల్లూరు జయప్రకాష్ నారాయణ ప్రజల మధ్యకు వెళ్ళి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని ప్రధాని నరేంద్రమోడీ వారి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి తెలియచేసి ఏవిధంగా వాటిని తీసుకోవాలో చెప్పి వారి జీవితాల్లో వెలుగు నింపిన ప్రజా నాయకుడని రాష్ట్ర స్థాయిలో జయప్రకాష్ బిజెపి పార్టీకి సేవలందిస్తూ పార్టీని ముందుకు నడిపించగలిగిన అత్యుత్తమ నాయకుడని వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ఇచ్చి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని పార్టీ కార్యకర్తలుగా కోరుకుంటున్నా మని తెలియచేశారు. జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ వల్లూరు జయప్రకాష్ అత్యుత్తమ నాయకుడు అని వారి సహకారంతో జిల్లాలో పార్టీని అన్ని మండలాల్లో బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని వారి జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు బట్టలు అన్నదానం ఏర్పాటు చేయటం ఆనందదాయకమని తెలియచేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు చరక కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు, ఈమని మాధవరెడ్డి, నాగమల్లేశ్వరి యాదవ్, ఏలూరి లక్ష్మి, విమలాదేవి, డాక్టర్ స్రవంతి, హేమంత్ సోలంకి, బజరంగ్ రామకృష్ణ, ఉడతా పవన్, తాడువాయి రామకృష్ణ, తానుచింతల అనిల్, కంతేటి బ్రహ్మయ్య, అనిల్ బెహరా, లంకా రవి, సాయి, మంజునాథ, జితేంద్ర గుప్తా, దేసు సత్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రమణ నాయుడు, బాడిశ ఆదినారాయణ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ క్యాంపస్ డ్రైవ్



ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :- ఆచారి నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం క్యూ ఐ ఎస్ ఇంజనీరింగ్ కాలేజీ ఒంగోలు వారు ఆన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ నందు ఎం.టెక్, ఎం ఎస్ .సి.( ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటస్టిక్స్, మాథ్స్) ఎంబీఏ, బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ డ్రైవ్ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మరియు క్యూ. ఐ .ఎస్. స్కూల్స్ నందు ఉద్యోగాలలో నియామకం జరుగుతాయని హెచ్ఆర్ క్విస్ ఇన్స్టిట్యూషన్స్ సతీష్ కుమార్ తెలిపారు. ఇందులో ఎంపిక కాబడిన అభ్యర్థులకు స్కూల్స్లో టీచర్లుగాను, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగాను, నియామకం జరుగుతుందని,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ .ఎండి .తౌ సిఫ్ అహ్మద్ తెలిపారు.కార్యక్రమంలో క్యూ.ఐ.ఎస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నుండి ప్రిన్సిపల్ డాక్టర్. వైవి .హనుమంతరావు,క్యూ ఐ ఎస్ స్కూల్ ప్లానింగ్ డీన్ శ్రీనివాసరావు, స్టూడెంట్ డీన్ డాక్టర్. ఏ.వాసు బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. గోపికృష్ణ,డాక్టర్. డి. చంద్రమౌళి పాల్గొన్నారు.

## కళారంగంలో అర్ధ శత పురస్కారాల గ్రహీత బెజగం



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణం, వడ్డవల్లి శ్రీ రాధా కృష్ణ మందిరంలో పట్టణ కళాకారుల సమక్షంలో ప్రముఖ వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ పౌరాణిక కళారంగలో విభిన్న పౌరాణిక పాత్రలు ధరించి రెండు రాష్ట్రాలలో ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను రంజింప చేసి, రెండు రాష్ట్రాల స్థాయి వివిధ కళా సంస్థల, కళావేదికల నుండి పురస్కారాలను, జాతీయ పురస్కారాలను మొత్తం 50 పురస్కారాలు పొందిన సందర్భంగా పట్టణంలోని కళాకారులు బెజగం రవి కుమార్ కి అభినందనలు తెలిపారు. మిత్రులు, సహ కళాకారుల, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో రవి కుమార్ కి దుస్సాలువతో సన్మానించారు. ప్రముఖ న్యాయవాది, కళా భీష్ముడు పిన్నమనేని పాములయ్య, ప్రముఖ ఉపాధ్యాయులు కోటగిరి పోతులూరయ్య, చంద్ర కుమారి, రచయిత్రి సరికొండ రమాదేవి శ్రీధర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ అందరికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఇదే వేదికపై 10వ తరగతి పరీక్ష లో 575 మార్కులు పొందిన కోటి సాహితీ ని కూడా ఈ సందర్భంగా దుస్సాలువతో సన్మానించి, పెన్స్ బహుకరించారు. ఈ కార్యక్రమం లో కాటుమల నాగేశ్వరరావు, దావీదు, మిత్రులు కాళాకారులు అంజలి కోటేశ్వరరావు, ఎలిశెట్టి ప్రసాద్, మాతంగి సాంబశివ రావు, కోటేశ్వరరావు, గిరీష్ రెడ్డి సత్యనారాయణ రాజు, మాదల స్కూల్ ఉపాధ్యాయులు జి. కృష్ణ, కే. ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## రెస్యూమ్ రైటింగ్ ఇంటర్వ్యూస్ స్కిల్స్ పై అవగాహనా సదస్సు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో "రెస్యూమ్ రైటింగ్, ఇంటర్వ్యూస్ స్కిల్స్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.సి. మహేంద్ర లిమిటెడ్ ఫ్రీ లాన్సు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ నిడమర్తి శ్రీ సాయి గణేష్ కుమార్ మాట్లాడుతూ రెస్యూమ్ ని తయారు చేయు విధానం, యాక్షన్ వెర్బ్ ను వాడే విధానం, క్రిటికల్ థింకింగ్ మరియు ఇంటర్వ్యూ లో విజయం సాధించు విధానం గురించి క్లుప్తంగా వివరించారు.జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించాలి అంటే విద్యార్థులు ప్రముఖంగా సాఫ్ట్ స్కిల్స్పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్లభాషపై పట్టు, సానుకూల దృక్పదం, సమయ పాలన, లక్ష్యసాధన, ఆత్మవిశ్వాసం తదితర అంశాలపై అవగాహన ఏర్పడినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరన్నారు. ఈ




సదస్సులో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు , వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగాధిపతి డాక్టర్ కె. విజయభాస్కర్ తదితర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యర్రబాలెంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం శివాలయం ఎదుట శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రంధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుర్రాల ధనలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో పాదచారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు గ్రంధి వెంకట లక్ష్మీ పద్మావతి, ట్రస్ట్ సభ్యులు వల్లంశెట్టి పూర్ణ ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార దంపతుల ప్రాణాలను రక్షించిన వెల్దుర్తి పోలీసులు

- బాధితుల ఆకలి తీర్చిన ఎస్సై సంబంధర్ వలి.
- తిరిగి ప్రయాణానికి సహకరించి, ఆర్థిక సాయం అందించిన వెల్దుర్తి ఎస్సై.
- పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు.




వెల్దుర్తి, మేజర్ న్యూస్ :
పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం గ్రామానికి చెందిన కొడమంచిలి శ్రీను, అతని భార్య ధనలక్ష్మి చేపల వేట కోసం ఏప్రిల్ 19వ తేదీన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం జెండాపెంట గ్రామ సమీపంలోని మర్రిచెట్టు ఉండే ప్రాంతానికి చేరుకున్నారు. వేటకోసం కృష్ణా నదిలోకి వెళ్లిన ఈ దంపతులు మే 2వ తేదీ ఉదయం దారి తప్పి కొత్తపుల్లారెడ్డిగూడెం అటవీ ప్రాంతంలో చిక్కుకున్నారు. రాత్రంతా ఆహారం, తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న వారు, మరుసటి రోజు ఉదయం (మే 3) 100 నెంబర్‌కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీష్ బాష ఆదేశాల మేరకు వెల్దుర్తి ఎస్ఐ షేక్ సమందర్ వలి తక్షణమే స్పందించి, వారి ఫోన్ లొకేషన్ ఆధారంగా ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించి దంపతులను కనుగొని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

అనంతరం ఎస్సై సమంధర్ వలి బాధితులకు భోజన ఏర్పాటు కల్పించి వారి ఆకలిని తీర్చారు. అదేవిధంగా బాధితులు తమ సొంత గ్రామానికి తిరిగి ప్రయాణం చేసేందుకు, మరియు దారి ఖర్చులకు కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా తమ ప్రాణాలను కాపాడిన పోలీసులకు బాధితులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సత్తెనపల్లి ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించిన, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసులు (గుంటూరు) శనివారం సత్తెనపల్లి ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. బెల్ట్ షాపులు, ఎన్ డి పి ఎల్, గంజాయి వంటి నేరాల నియంత్రణ కు సంబంధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. మద్యం షాపులను, బార్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, వారు నిబంధనను పాటించేలా మద్యాన్ని గరిష్ఠ, చిల్లర ధరకు అమ్మేలా నిత్యం నిఘా ఉంచాలని ఆదేశించారు. సత్తెనపల్లి ఎక్సైజ్ సి ఐ పి.విజయ్ కుమార్, కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల ఏర్పాట్ల గురించి తెలిపిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు



పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్
భద్రత ఏర్పాట్లు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు దిశ నిర్దేశం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి. ది.04.05.2025 వ తేదీ ఆదివారం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న కేంద్రాలను అనగా ఇంజనీరింగ్ కళాశాల(కాకాని), పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం(ఇర్లపాలెం) పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పల్నాడు జిల్లాలో NEET పరీక్ష రాసేందుకు వచ్చే విద్యార్థులకు కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసే వరకు తెరవడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులను నిర్దేశించిన సమయం లోపు మరియు పరీక్షా కేంద్రం లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలి. సెల్ఫోన్లు, స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులను మరియు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులను అనుమతించరాదని సూచించారు. అవసరమైతే పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలి.

## ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ



నరసరావుపేట, మేజర్ న్యూస్:
డాక్టర్ బి రవి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని అందరూ ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ జిల్లాను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందజేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ బి గీతాంజలి, జిల్లా ఎమ్యునైజేషన్ అధికారి, సురేఖ, డి పి హెచ్ ఎన్ ఓ, సురేష్, డీసీఎం మరియు ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నులకపేట మదర్సా 15వ వార్షికోత్సవం

తాడేపల్లి, మేజర్ న్యూస్:
మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నులకపేట సిద్దీఖ్ నగర్ జామియా దారుల్ బిర్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ (మదర్సా) 15వ వార్షికోత్సవం ఆదివారం ఉదయం 9:30 కు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు ఎస్.కె అబ్దుల్లా ఉమ్రి, ఎంఏజే భాషా, ఎండీ భజని లు తెలిపారు.

## ఉన్నత విద్య తోనే బంగారు భవిష్యత్తు

- పేద విద్యార్థికి ఆర్థిక సాయం
- వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :
ప్రతి విద్యార్థి తాను అభ్యసించే విద్యపై శ్రద్ధ వహించి ఉన్నత విద్య ద్వారా అత్యున్నత శిఖరాలకు ఎదిగి ఒదగాలని, అలా ఉన్నప్పుడే విద్యార్థుల జీవితాలు బంగారు బాటలో నడుస్తాయని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ అన్నారు. స్థానిక అరండల్ పేట 11/3 లోని వేద సీడ్స్ నందు గుడివాడ లో నివసిస్తున్న పురుషోత్తం ప్రసాద్ కుమారుడు భూపేష్ అనే విద్యార్థికి ఇంటర్ సెకండియర్ విద్యను పూర్తిచేసుకొని ఉన్నత విద్య కోసం ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నట్లుగా వారి బంధువులు తులసి ధర్మచంద్ దృష్టికి తీసుకువచ్చారు. సదర విద్యార్థి ఇంటర్ తదుపరి సి ఎ ఫౌండేషన్ కోచింగ్ కు 30 వేల రూపాయలు అవసరం గా ఉందని, ఈ ఆర్థిక సాయం అందితే సి ఏ విద్యను కొనసాగిస్తానని చెప్పడంతో వేద సీడ్స్ అధినేత తులసి ధర్మచరణ్ ఆ విషయాన్ని తెలుసుకుని తులసి ధర్మచరణ్ సదరు విద్యార్థికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఆయన వంతు బాధ్యతగా భావించి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. దేశ సేవలో ఎంతో మంది గొప్ప వ్యక్తులు ఉన్నారని వారందరినీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగ్గట్టు పేద విద్యార్థులను ఆదరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి చేరుకొని పేద విద్యార్థులకు సాయం అందిస్తేనే సమాజం అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నట్లుగా వారు చెప్పారు.

## జి జి హెచ్‌లో రూ .1.60 కోట్లు విలువ చేసే వెంటిలేటర్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి తమసాని

### రూ.9 లక్షల చెక్ లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా జి జి హెచ్ కి అందజేసిన జి ఎం సి 80వ బ్యాచ్

గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :
కోస్తా జిల్లాల మొదలుకొని కృష్ణ, ఎన్టీఆర్, ఉభయగోదావరి జిల్లాలలోని పేద రోగులకు సంజీవినిల సేవలందిస్తున్న గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఉంది మేరకు నిధులు విడుదల చేస్తుందన్నారు.

అలాగే మౌలిక సదుపాయాల కల్పనాలోనూ రాజీ పడదం లేదన్నారు. వీరికి తోడుగా పూర్వ విద్యార్థులతో పాటు సంఘ పెద్దలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నిత్యం వారి సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బీజేపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని గవర్నమెంట్ హాస్పిటల్ జిజిహెచ్ నందు కోటి 60 లక్షలు గల వెంటిలేటర్ లను రెడ్ క్రాస్ సొసైటీ వారు, జి ఎం సి 80వ బ్యాచ్ వారిచే తొమ్మిది లక్షల రూపాయల చెక్ లను పంపిణీ చేసి కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ శనివారం ప్రారంభించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నజీర్ అహ్మద్ , గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని, బీజేపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, భాష్యం రామకృష్ణ, డెగల ప్రభాకర్, కత్తెర హెన్రీ క్రిస్టినా, జి జి హెచ్ సూపరింటెండెంట్, జి జి హెచ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్న సమ్మర్ కోచింగ్

పెదకాకాని, మేజర్ న్యూస్ : పెదకాకాని శాఖ గ్రంథాలయం గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన, విద్యార్థులచే కథలు చదివి వినిపించి వారిచే చెప్పించడం జరిగింది. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పాటిబండ్ల హనీ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ గంగమ్మ తల్లి కలశాల భారీ ఊరేగింపు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

శనివారం రోజున పిడుగురాళ్ల పట్టణంలో గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి కలిశాల భారీ ఊరేగింపు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం దగ్గర నుండి భారీ ఊరేగింపుగా పట్టణంలోనే పురవీధులలో వీక్షించేందుకు వేల మంది భక్తులు రోడ్లపైకి రావటంతో పట్టణ పురవీధులు కితకిటలాడాయి. పట్టణ రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. ఈ క్రమంలోనే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పురవీధుల్లో నుండి గంగమ్మ తల్లి దేవస్థానం వరకు భారీ ఊరేగింపుగా వచ్చి అమ్మవారి మూలవిరాట్ కి అత్యంత భక్తితో పూజలు నిర్వహించి, కలశం కార్యక్రమం ప్రక్రియను పూర్తి చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త చిన్న సుబ్బారావు, గంగమ్మ గుడి అధ్యక్షులు కొక్కెర కొండలు, ఉత్సవ కమిటీ సభ్యులు మారం రవి, గుర్రం అప్పిరెడ్డి, నీరుమళ్ల శ్రీను, జి కె, ఎల్ వి ఆర్, గుదె నరసింహారావు వేలాదిగా భక్తులు అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్నారు.

## జెఐహెచ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సిఐఓ వేసవి శిక్షణా తరగతులు

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఒకటవ తేదీ నుంచి 11వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు స్థానిక అధ్యక్షురాలు సఫియా తెలిపారు. ఈ శిక్షణా తరగతులు పిల్లల గడ్డలో ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు నిర్వహించునున్నట్లు తెలిపారు.

నేటి బాలలే రేపటి పౌరులు, సమాజానికి మంచి పౌరులు అందిస్తే దేశంలో మంచి ప్రతి ఫలాలు అందుతాయి అన్నారు. అదే స్ఫూర్తిని అందుకొని చిన్ననాటి నుంచి పిల్లలలో నడవడిక, సానుభూతి, సాటివారి పట్ల దయ, సానుభూతి పెంపొందిస్తూ వారిలో అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ శిక్షణా తరగతులు దోహద పడతాయన్నారు.



కావున తల్లితండ్రులు తమ పిల్లలను వేసవి శిక్షణ తరగతులలో చేర్పించి వారి ఇహ పరాల అభ్యున్నతికి తోడ్పడాలని ఆమె కోరారు.

## అక్రమంగా నదిలో నడుపుతున్న బోటును సీజ్ చేసిన డిప్యూటీ సిఈ ఓ కృష్ణ

**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్:**

కృష్ణా నదిలో అక్రమంగా తిరుగుతున్న పడవను శనివారం సీజ్ చేసినట్లు గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సిహెచ్ కృష్ణ గుంటూరులో విలేకరులకు తెలిపారు. రేవుల పాటలలో మంచినేని వెంకట హరినాథ్ అనే వ్యక్తి సంవత్సరం కాలానికిగాను 50 లక్షల 116 రూపాయలకు అమరావతి మండలం జిడుగు నుండి కృష్ణాజిల్లా ఏటూరు మధ్య ప్రయాణికులతో ప్రయాణించడానికి వేలాన్ని దక్కించుకున్నాడని డిప్యూటీ సివో తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కు లక్ష ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే చెల్లించాడని, అయితే ఏప్రిల్ 30వ తేదీ నాటికి మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తానని చెప్పి నోటీసులు ఇచ్చిన ,ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆయన వివరించారు. ఈ మేరకు అక్రమంగా ప్రయాణికులను ఓటులో తరలిస్తున్నారని సమాచారం అందుకుని సంబంధిత ప్రదేశానికి వెళ్లి బోటును సీజ్ చేసినట్లు డిప్యూటీ సీఈఓ కృష్ణ వివరించారు. అదేవిధంగా అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడిలో ఎంపీడీవో టి. పార్వతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్టు ఆయన వివరించారు.



# ఉన్నత చదువుతో ఉజ్వల భవిష్యత్తు

## -ఫజీలతుష్షేక్ అష్రఫ్ ఫైజీ -ఘనంగా మదర్సా ఆయిషా సిద్ధిఖీ 12వ వార్షికోత్సవం

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఫజీలతుష్షేక్ అష్రఫ్ ఫైజీ హాఫిజహుల్లాహ్ అన్నారు. నగరంలోని ఈద్గా షాదీఖానాలో ఆదివారం మదర్సా ఆయిషా సిద్ధిఖీ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫజీలతుష్షేక్ అష్రఫ్ ఫైజీ హాఫిజహుల్లాహ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 12 సంవత్సరాలుగా మదర్సా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఎంతైనా అభినందనీయులని కొనియాడారు. విద్యార్థినులు కూడా క్రమశిక్షణతో చదువుకుని చక్కని ప్రతిభ కనబర్చుతుండటం హర్షణీయమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య ను కూడా అభ్యసించేలా తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆలిమ్ కోర్సు పూర్తి చేసుకున్న పలువురు విద్యార్థినులకు సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపాల్ అబ్దుల్ అలీమ్ జామయీ, అన్వరీ ఇస్లామిక్ సెంటర్ అధ్యక్షులు జనాబ్ మొహమ్మద్ జహంగీర్ హాది సాహెబ్, మదర్సా కమిటీ సభ్యులు ఎస్.ఏ సిలార్, షబ్బార్, ఖదీర్, సంధానీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.





## వినూత్న ఆలోచనలతో ముందుకు సాగండి

- స్వయం ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి.
- గ్రామీణ మహిళలకు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని పిలుపు
- ఎస్ఆర్ఎం ద్వారా రూ.72 లక్షల విలువైన యంత్రాల పంపిణీ




**మంగళగిరి మేజర్ న్యూస్ :** గ్రామీణ మహిళలు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ విద్య, వ్యాపార రంగాల్లో పురోగతి సాదించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి సమాచార శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. కష్టాలతో కుంగిపోకుండా మనోధైర్యంతో స్వయం ఆర్థిక స్వావలంబన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో ఆరు ముండలాలకు చెందిన గ్రామీణ మహిళలకు మంత్రి వివిధ రకాల ఉత్పత్తుల తయారీకి ఉపయోగించే యంత్రాలను పంపిణీ చేశారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కింద పరిగణించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి తన వంతు సహకారం అందించడం ప్రశంసనీయమన్నారు. పేదరికంతో నలిగిపోయే మహిళలు అత్మస్థైర్యంతో నూతన వ్యాపారాలను ప్రారంబించాలనీ, ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉన్నతమైన కలలు కంటూ విజయసోపానాలను అధిరోహించాలని మహిళలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యూని వర్సిటీ ఎంటర్ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ త్రిపాసి అదితీ ప్రోగ్రాం. వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు మండలాలకు చెందిన 100 అంకుర సంస్థలు రూ.72 లక్షల విలువైన యంత్ర పరికదాలను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మనోజ్ ఆరోరా, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్లు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సభా కార్యక్రమానికి ముందు మంత్రి పెమ్మసాని మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టా ళ్లను పరిశీలించి వారిని అభినందించారు. స్వయంగా రుచి చూసి ఉత్పత్తుల మార్కెటింగ్ను పెంచేందుకు సహకారం అందిస్తామన్నారు.

## నడకలో రాజసం.. పందెంలో పౌరుషం ఉట్టిపడే ఎడ్ల బల ప్రదర్శన




### కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆయన తండ్రిగారైన ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ పేరున స్థానిక నారాకోడూరు బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణ వద్ద. గత మూడు రోజుల నుంచి. జరుగుతున్న ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం తిలకించారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దృఢమైన శరీరం, నడకలో రాజసం పందెలో పౌరుషం నింపుకున్న ఒంగోలు జాతి ఎడ్లను ఇక్కడకు తీసుకువచ్చి అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం అన్నారు. ధూళిపాళ్ల వీరయ్య చౌదరి జ్ఞాపకార్థం, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చేపట్టిన ఈ ఎడ్ల బల ప్రదర్శన చూస్తుంటే గ్రామీణ క్రీడలు పొన్నూరు నియోజవర్గానికి తరలివచ్చినట్టు ఉన్నాయన్నారు. యాంత్రిక జీవనం రాకముందు నుంచి ఈ ఎడ్లే మన జీవనాధారంగా ఉండేవి. ఈ ఎడ్ల బల ప్రదర్శన ద్వారా తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలతో ఈ ప్రాంతం కళకళ లాడుతోంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు , కార్యక్రమానిర్వాహకులు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు కూడా పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడిపే పడవ సీజ్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు , అచంపేట మండలంలో పలుచోట్ల శనివారం తనిఖీలు ఈ తనిఖీల్లో మండల రెవెన్యూ అధికారులు , అచ్చంపేట ప్రజా పరిషత్ అధికారులు కలిసి అచ్చంపేట మండలంలోని గింజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కృష్ణ నది నందుగల పడవ రేవు వద్ద ప్రభుత్వం నుండి ఏవిధమైన అనుమతులు లేకుండా పడవలు నడుపుతున్నట్టు గుర్తించారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థికముగా నష్టం వచ్చే విధముగా ప్రజలను అడవుల్లో ప్రయాణించే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకొనకుండా పడవని నడుపుతున్న ట్లు గుర్తించారు. దానిని ఉన్నతాధికారుల సమక్షంలో సీజ్ చేశారు. తదుపరి చర్య నిమిత్తం గింజుపల్లి పంచాయతీ సెక్రెటరీ కి అప్పగించారు ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రజల ప్రాణానికి ముంపు జరిగే విధంగా పడవ నడుపుతున్న వానిపై చర్యలు తీసుకోవాలని అచ్చంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని గింజుపల్లి పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శ్రీ సి ఐ సి శివాజీ , డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ మాధవి, అచ్చంపేట రెవెన్యూ అధికారులు, అచ్చంపేట మండల ప్రజా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి – జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ – సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ – సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.